# అస(హ్యా)ంబ్లీ

-మోర్తల ప్రభాకర్‌రెడ్డి

అనగనగా ఒక శాపగ్రస్థమైన రాష్ట్రం. ఆ రాష్ట్ర ప్రజల పాపం పండి ఏర్పడ్డ ఒక అసెంబ్లీ. ఆ అసెంబ్లీలో ముఖ్యంగా మూడు పార్టీలున్నాయి. అధికారపక్షమైన 'సైనైడ్ పార్టీ', ప్రతిపక్షమైన 'యాసిడ్ పార్టీ', గోడమీద పిల్లిలాంటి 'వైరస్ పార్టీ'.

ఇక ఇవి కాక ఒకరినుంచి నలుగురు సభ్యులున్న చిన్నా చితకా పార్టీలు మరో అరడజను దాకా ఉన్నాయి. ఉదా!డూ...డూ...బసవన్న పార్టీ, ఎర్రగురివింజ పార్టీ, కరివేపాకు పార్టీ వగైరా..

ఎప్పటిలాగే స్పీకర్ తన ఛాంబర్‌లో మూడు మతాల దేవుళ్లను ప్రార్థించి రెండు గ్లాసుల చిక్కటి కాకరకాయ రసం తాగి హెల్మెట్, ఛెస్ట్‌గార్డ్ లాంటివి ధరించి బిక్కుబిక్కుమంటూ తన సీట్ వైపు నడిచాడు. ముందుజాగ్రత్తగా గుండుసూదులు, నాటు బాంబులాంటివి సీటు కింద, పైనా లేవని నిర్ధారించుకుని విరక్తిగా కూర్చున్నాడు.

దసరా వేషాల్లా రకరకాల రంగుల చొక్కాలతో కండువాలతో వివిధ పార్టీల సభ్యులు ఒక్కొక్కరే వచ్చి తమ స్థానాల్లో కూర్చోసాగారు. స్పీకర్‌కి ఒక్క విషయం ఎప్పుడూ బోధపడదు. సభ ప్రారంభానికి ముందు ఇంత సౌమ్యంగా, సంస్కారవంతంగా, మరెంతో సభ్యతతో ప్రవర్తించే వీళ్ళు సభ ప్రారంభం కాగానే ఎందుకు అంత వికృతంగా మారిపోతారో?

ఉన్నట్టుండి ఒక టమాటా, ఓ కోడిగుడ్డు నమస్కారబాణాల్లా స్పీకర్ టేబుల్ మీద పడ్డాయి. ఉలిక్కిపడి చూసిన స్పీకర్‌కి హాలు వెనక భాగంలో నిలుచుని చేతులూపుతూ ఇద్దరు సభ్యులు కనిపించారు.

"నమస్తే సార్...మీరు మమ్మల్ని చూడడం లేదని...." క్లారిఫికేషన్ కూడా ఇచ్చారు.

* * *

మరో పావుగంట తర్వాత సభ మొదలైంది.

యాసిడ్‌పార్టీ సభ్యుడు ఒకరు లేచి "అయ్యా! తమరితో మనవి.." అని మొదలుపెట్టగానే, సైనైడ్ పార్టీ విప్ లేచి "అయ్యానా! ఏవిటండి ఆ సంబోధన? మీరేమైనా ఆయనకి తండ్రా?" అంటూ అడ్డుతగిలాడు.

ఆ పార్టీ సభ్యులు గొప్ప పాయింట్ లేవదీసినట్టు సంతోషంతో చప్పట్లు కొట్టారు.

వెంటనే యాసిడ్‌పార్టీ అధ్యక్షుడు లేచి "అయ్యా అంటే తప్పేంటి? అవును..స్పీకర్ అంటే అందరికీ తండ్రిలాంటివాడే. అయినా లోగడ వీళ్ళు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్పీకర్‌ని "కుయ్యా..మియ్యా.." అంటూ కారుకూతలు కూసిన విషయం మరిచారా? అయినా స్పీకర్ గారూ... మీకు లేని నామోషీ ఆ దగుల్బాజీకెందుకట? వాడి తాత ముల్లె ఏమైనా పోతుందా?" ఆవేశంగా అరిచాడు.

వెంటనే అన్ని పార్టీల సభ్యులు నల్లులు కుడుతున్నట్లు చటుక్కున కుర్చీలోంచి లేచి నిలబడ్డారు.

"ఇప్పుడు నేనేం తప్పు మాట్లాడాను? ఫుండాకోరు నాయాలు! ఎన్ని మాటలన్నాడు. వీడి కడుపుమాడ ఇంత అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ వాడుతుంటే స్పీకర్‌గారూ మీరూ బెల్లం కొట్టిన రాయిలా కూర్చుంటారేం? వెంటనే ఆ వెధవని బహిష్కరిస్తారా? లేదా?" మళ్లీ సైనైడ్‌పార్టీ విప్ తగులుకున్నాడు.

"నీ బోడి సలహాలు ఎవరికి కావాలి? నాయాల్ది... బలిసి కొట్టుకుంటున్నావ్ ఇప్పుడు కాదుగానీ బైటికి రారా... నీ అంతు తేలుస్తాను. స్పీకర్‌గారూ ఏంటండీ ఇదీ? అయ్యా అంటే ఇంత రాద్ధాంతం చేస్తున్నారు?" సైనైడ్ పార్టీ అధ్యక్షుడు కూడా వెనక్కి తగ్గదలుచుకోలేదు.

ఈలోగా ఉత్సాహం ఎక్కువైన ఓ సభ్యుడు పాత చెప్పు ఒకటి తనకి అందుబాటులో ఉన్న అవతలి పార్టీ సభ్యుడి మీదికి విసిరాడు. వెంటనే అక్కడి సీన్ మారిపోయింది. తాము మాత్రం తీసిపోయామా అంటూ మిగతావారు కోడిగుడ్లు, టమాటాలు వగైరా శక్తి కొద్దీ విసరసాగారు. సభా ప్రాంగణం రొచ్చురొచ్చుగా తయారైంది.

దభీమని తలుపులు తెరుచుకుని అరడజను మున్సిపాలిటీ సిబ్బంది వెంటనే చీపుర్లు, బక్కెట్లతో వచ్చి జరుగుతున్న తంతుకి అతీతంగా తమ పనిలో నిమగ్నమయ్యారు.

స్పీకర్ ఎనభై ఎనిమిదిసార్లు ఆపండి..కూర్చోండి..ప్లీజ్ అంటూ అరిచి అరిచి విసుగుపుట్టి వాక్‌మాన్‌లో ఘంటసాల భగవద్గీత వింటూ ఉండిపోయారు.

పావుగంట తర్వాత విసురుకోడానికి టమోటాలు గట్రా అయిపోయి కాస్త అలజడి తగ్గింది.

"అయ్యలారా..అమ్మలారా మీకో సూచన. నన్ను భయ్యా అన్నా, కుయ్యా అన్నా, సున్నా, గున్న, సారు, చీరు...ఆఖరికి ఒరేయ్ సన్నాసి వెధవాయ్...ఎలా పిలిచినా బాధలేదు నా అదృష్టంగా భావిస్తాను. దయచేసి సభా కార్యక్రమాలు మాత్రం నన్ను సజావుగా నిర్వహించనివ్వండి. మీకు జీవితాంతం రుణపడి ఉంటాను. నా చర్మంతో కొందరికైనా కనీసం ఒక్క చెప్పు అయినా కుట్టించే ఏర్పాటుచేస్తాను" గద్గదస్వరంతో అన్నాడు స్పీకర్.

ఒకళ్ళిద్దరు ఆడంగులు కళ్ళు తుడుచుకోవడం కనిపించింది.

హఠాత్తుగా వైరస్‌పార్టీ సభ్యుడు లేచి "అధ్యక్షా! గత వందేళ్ళుగా ఏ ప్రభుత్వం వచ్చినా మా నక్కబొక్కలపాడు గ్రామానికి అన్యాయమే జరిగింది. ఇక మేం సహించేది లేదు ఈ అన్యాయాన్ని. మాకు ప్రత్యేక గ్రామం కావాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం అని మా విశ్వాసం. నెల రోజుల్లో మీరు ప్రత్యేక గ్రామానికి తీర్మానం చేసి ఢిల్లీకి పంపకపోతే మా తడాఖా చూపిస్తాం. మా గ్రామ మొత్తం జనాభా అయిన నూట ఇరవై ఆరు మందితో ఈ అసెంబ్లీని ముట్టడిస్తాం. రాష్ట్రాన్ని స్తంభింపజేస్తాం. జరగబోయే రక్తపాతానికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. జై..జై... నక్కబొక్కల పాడు!" అంటూ వారంరోజులుగా కంఠతా పట్టిన ఉపన్యాసం ముగించాడు.

"మూసుకుని కూర్చో. మరో మాట మాట్లాడావంటే ముందు నీ రక్తం కన్పిస్తుంది. ఖబడ్దార్" సైనైడ్ పార్టీ విప్ డైనమైట్ ఇచ్చాడు. వైరస్ పార్టీ తరఫున ఉపన్యాసం ఇచ్చిన సభ్యుడు బిక్కచచ్చి చాటుగా చెంపలు వేసుకున్నాడు.

ఈసారి యాసిడ్‌పార్టీ సభ్యుడొకరు లేచి "సార్...గత ఇరవైరోజులుగా వాతాపికొండ

ప్రాజెక్టు లెక్కలు చూపమని ఎంతగా అడిగినా సైనైడ్‌పార్టీ వారు పెడచెవిన పెట్టారు. అందులో కనీసం వెయ్యికోట్ల అవినీతి జరిగిందని మా నమ్మకం. ఇంత ఘోరమా?''

అధికారపక్షం వాళ్ళు కూడా వెనక్కి తగ్గదలుచుకోలేదు. పవరు తక్కువ నాటు బాంబుల్ని అవతలి వాళ్ళ మీదికి విసరసాగారు. అవి పేలి దట్టమైన పొగ, సన్నటి గాజుపెంకులు వంటినిండా గుచ్చుకోవడంతో వాళ్ల ఆర్తనాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది.

కొందరు ఆవేశం చల్లారక మరింత రెచ్చిపోయి మైకులు విరగ్గొట్టి అవి విసరసాగారు.






"నువ్వు గతంలో తిన్నదానితో పోలిస్తే ఇది ఏ మూలకి?'' సైనైడ్‌పార్టీ వాళ్ళెవరో కీచుగా అరిచారు.

"వెయ్యికోట్ల అవినీతి జరిగిందని ఎలా చెప్పగలరు? ఎలా నిరూపిస్తారు?'' ఇరిగేషన్ శాఖ మినిష్టర్, బేతాళుడు విక్రమార్కుడ్ని అడిగినట్టు అడిగాడు.

"మొదటి ఎస్టిమేట్స్ వెయ్యికోట్లు అని చూపించి ఇప్పుడది అకారణంగా రెండువేలకోట్లుగా మార్చారు సార్. ఇంతకంటే...'' యాసిడ్‌పార్టీ సభ్యుడు మరేదో చెప్పబోతుంటే అతనికి అడ్డుతగులుతూ "మార్పు ప్రకృతి సహజం. అదే అన్నిటికీ మూలం. మార్పనేదే లేకపోతే అసలు అభివృద్ధే లేదు. అందులో విశేషం ఏముంది?'' గౌతమబుద్ధుడిలా అన్నాడు స్పీకర్.

దాంతో ప్రతిపక్షం సభ్యులు ఆవేశంతో "ఇది పక్షపాతం! ఇంత అన్యాయమా? ఘోరమా?'' అని అరుస్తూ ఇలాంటి స్పెషల్ అకేషన్స్ కోసమని తమతో తెచ్చుకున్న కంకరరాళ్లని, మురిగిన కోడిగుడ్లని, కుళ్ళిన క్యాబేజీలని, మరెన్నో శస్త్రాస్త్రాలను ఉపయోగిస్తూ అధికారపక్షం సభ్యుల్ని బేంబేలెత్తించసాగారు.

మరికొందరు కుర్చీలు విరగ్గొట్టి ఆ చెక్కముక్కలతో ఏకంగా స్పీకర్ మీదికే ఎగబడ్డారు.

ఇక లాభం లేదని స్పీకర్ ప్రక్కనే ఉన్న మైకులో గుసగుసలుగా ఏదో అన్నాడు.

మరుక్షణం వొంటినిండా నూనె పూసుకుని అండర్‌వేర్‌ల మీద ఉన్న పది మంది వస్తాదులు 'శరభ! శరభ' అంటూ లోపలికి దూసుకొచ్చారు. వాళ్ల చేతుల్లో వేపమండలు, రబ్బరుగొట్టాలు ఉన్నాయి.

ఓ క్షణం దైవ ప్రార్థన చేస్తూ మౌనంగా నిలబడి ఆ తర్వాత శంభోశంకరా అని అరుస్తూ వేపమండలతో అధికార సభ్యుల్ని, రబ్బరు గొట్టాలతో ప్రతిపక్ష సభ్యుల్ని చావచితక కొట్టసాగారు.

దెబ్బలకి తట్టుకోలేక పదిమంది ప్రతిపక్షం సభ్యులు, వేపమండలే నయం అనుకుని అధికార పక్షం సభ్యుల వైపు పరిగెత్తి వాళ్లని బ్రతిమాలుకుని ఆ వైపు సెటిల్ అయ్యారు.

## రెక్కలేని విమానం

ఐర్లెండులో ఒక విమానాశ్రయం నుంచి బోయింగ్ విమానమొకటి పైకి లేస్తుండగా ఒక చెట్టుకు కొట్టుకుని ఒక రెక్క ముక్క విరిగిపోవడమే కాకుండా, ఒక ఫ్యూయల్ టాంకు దానితోపాటు నేలకూలింది. పైలెట్లు ఈ విషయం గుర్తించకుండానే పోర్చుగల్‌వైపు తమ విమానాన్ని పోనిచ్చారు. మధ్యదారిలో ఏదో అదిరిపాటు జరిగితే ఏదో పక్షి కొట్టుకుందని అనుమానించారేతప్ప అప్పటికి జరిగింది గ్రహించలేదు పైలెట్లు. తరువాత రెండవ ఫ్యూయల్ టాంకు దాదాపు ఖాళీ అవుతుంటే జెర్సీ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ లాండింగ్‌తో విమానాన్ని దింపాడట పైలెట్. క్రిందకి దిగి వచ్చి చూస్తే తానెలాంటి విమానాన్ని నడుపుకుంటూ వచ్చాడో గ్రహించేసరికి ఆ పైలెట్‌కి షాక్ తగిలినట్టయింది.

## 26 ఏళ్ళు దాగిన రహస్యం

జర్మనీలో కేసెల్‌టౌన్‌లో ఇద్దరన్నదమ్ములు ఉన్నారు. 26 ఏళ్ళ క్రితం తమ్ముడు చనిపోవడంతో తమ్ముడి పోలికలతో వున్న అన్న అతని పెన్షన్‌ను తీసుకోసాగాడు. అలా 26 సంవత్సరాలపాటు నిరంతరంగా సాగింది. సీటు బెల్టు లేకుండా కారు డ్రైవ్ చేస్తుండగా అతన్ని పోలీసులు పట్టుకున్నారు. తమ్ముడి డ్రైవింగ్ లైసెన్స్‌తో బండి నడిపేవాడు అన్న. రిన్యూవల్‌కని అప్లికేషన్ పెట్టుకున్నప్పుడు గతంలో తన తమ్ముడు కట్టని బిల్ ఒకటి పెండింగ్‌లో ఉందని బయటపడిందిట. అలా కూపీ తీస్తున్నప్పుడు అన్నగారి అసలు రహస్యం బయట పడిందిట.

-తటవర్తి




ఇరవై నిముషాల తర్వాత పరిస్థితి కొంత కంట్రోల్ అయ్యింది. అయితే అంతగా అనుభవం లేని ఐదారుగురు పిల్లకాకులు వాళ్ళ నాయకుడి మెప్పు పొందాలనుకుని మళ్లీ స్పీకర్ మీదికి దూకారు.

అంతే!

వస్తాదులు ఆ పిల్లకాకుల్ని మేకపిల్లల్లా చంకల్లో ఇరికించుకుని బరబరా ఈడ్చుకుంటూ బైటికి ఈడ్చుకుపోయారు. రెండునిముషాల తర్వాత పక్క గది లోంచి వాళ్ల హృదయవిదారక ఆర్తనాదాలు వినిపించసాగాయి.

మళ్లీ ప్రతిపక్షసభ్యుడు లేచి వస్తాదుల కోసం నలువైపులా కలియజూసి బిక్కుబిక్కుమంటూ "ఫైళ్లు చూపించమనండి. జరిగిన అవినీతి మేం నిరూపిస్తాం" అంటూ గుటకలు మింగాడు.

"అబ్బా! ఫైళ్లు చూపిస్తే ఇక మీరు చూపించేదేమిటి? వాళ్ళే చూసుకోలేరా? ఆ మాత్రం వాళ్లకి కనిపించదా? ఫైళ్ళు పెట్టడమే అసలు సమస్య! అర్థం చేసుకోరూ.." విసుగ్గా అన్నాడు స్పీకర్.

ఇంతలో ఇరిగేషన్ శాఖ మినిష్టర్ లేచి "అధ్యక్షా! సరే వాళ్ళు అంత ఏడ్చి ఛస్తున్నారు కాబట్టి ఫైళ్ళు చూపిస్తాం. సరిగ్గా వచ్చే అమావాస్యనాడు అర్ధరాత్రి పన్నెండుగంటలకి వాతాపికొండ దగ్గరికొస్తే ఫైలు చూపిస్తాం. ఒక్క షరతు...వాళ్లవైపు నుంచి ఒక్కరు మాత్రమే రావాలి" దయతలుస్తున్నట్టు అన్నాడు.

"కనీసం.. కళ్లజోడు, టార్చీ అయినా తెచ్చుకోవచ్చా లేక కళ్లకి గంతలు కట్టే ఏర్పాటేమైనా చేస్తారా?" వెటకారంగా అన్నాడు ప్రతిపక్ష నాయకుడు.

"ఏడిసారు. ఏం..మీ హయాంలో ఆ జంతర్‌మంతర్ ప్రాజెక్టు విషయంలో మా ప్రతినిధిగా పేరిశాస్త్రిని పంపిస్తే ఉర్దూలో ఉన్న ఫైలు చూపించి ఆయన తనకు అక్షరం ముక్క కూడా ఉర్దూ తెలియదని ఏడుస్తున్నా పట్టించుకోకుండా నీ దిక్కున్న చోట చెప్పుకో ఫో" అని తరిమేయలేదూ....దాంతో పోలిస్తే ఇది వెయ్యిరెట్లు నయం. అయినా చచ్చు ప్రాజెక్టుకు చూపిందే ఫైలు అనుకోక.." ఈసారి ఆర్థికశాఖమంత్రి కల్పించుకుంటూ అన్నాడు.

ఆ తర్వాత ఎవరో అడిగిన ప్రశ్నకి ఏ భాషా సరిగ్గా మాట్లాడలేని, ఒకవేళ మాట్లాడినా, ఒక్క ముక్క కూడా అర్థంకాని సమాచార శాఖమంత్రి జవాబిస్తూ "...మేం చెప్పింది చేస్తాం. అంటే చేశాకే చెప్తాం. అయినా మీలాగా మేం ముండ మోపులం కాదు..." అని నోరుజారగానే అప్పటివరకూ డూ...డూ బసవన్న పార్టీ సభ్యురాలి రవ్వల గాజులు పరీక్షిస్తున్న కరివేపాకు పార్టీ సభ్యురాలు తీటా తిప్పాయమ్మ దిగ్గున లేచి "అధ్యక్షా! ఏవిటీ దారుణం. ఘోరం... సభ్యతకి, సంస్కారానికి నిలయమైన ఈ పవిత్ర సభలో కనీస మర్యాద కూడా పాటించకుండా స్త్రీలను ఇంత నీచంగా సంబోధిస్తారా? చులకనగా చూస్తారా? ఈ మహాపరాధం చేసిన ఆ నీచుణ్ణి ఏం చేసినా తక్కువే. వాడి చరిత్ర ఎవడికి తెలియదు? వాడో పచ్చి తాగుబోతు...ముండల ముఠాకోరు.." అంటూ జరిగిన పొరపాటుకి నాలుక చాలావరకూ కొరికేసుకుంది తిప్పాయమ్మ.

రోజూ ఆమె భర్త జుట్టు పట్టుకుని తంతూ అంతకంటే దారుణంగా తిడతాడు.

అది వేరే విషయం. అయినా అది ప్రైవేట్, ఇది పబ్లిక్ ఇష్యూ కదా!

వెంటనే సమాచారశాఖ మంత్రి తిప్పాయమ్మని బండబూతులు తిట్టసాగాడు. తిప్పాయమ్మ మంత్రి చెంపలు వాయగొట్టి అతని కొత్త సిల్క్ చొక్కా చించి పోగులుపెట్టింది. ఆ క్షణంలో ఆమెకి మంత్రిస్థానంలో తన భర్త కనిపించాడు.

మళ్లీ యుద్ధం మొదలైంది. ఈసారి అలజడి ఎక్కువగా హాలు వెనుకభాగానికే పరిమితమైంది.

స్పీకర్ ఎంతగా వారిస్తున్నా ఎప్పటిలాగే ఒక్కరు కూడా ఆయన మాట వినిపించుకోలేదు.

ప్రతిపక్ష నాయకుడు స్విస్‌బ్యాంక్‌లో ఉన్న తన ఖాతాల్లో ఉన్న బ్యాలెన్స్

గురించి ఎంక్వయిరీ చేస్తూ ఉండిపోయాడు.

అధికార పక్షం నాయకుడు త్వరలో చేపట్టబోయే 'గుడిబండ' ప్రాజెక్టులో తన వాటా గురించి ఎవరో కాంట్రాక్టర్‌తో బేరాలు చేస్తూ కనిపించాడు.

స్పీకర్ తన మీదికి వచ్చిన ఓ రాయిని చాకచక్యంగా తప్పించుకుంటూ సభని, గంటపాటు వాయిదా వేసి తన ఛాంబర్‌లోకి పారిపోయాడు.

* * *

గంట తర్వాత సభ మళ్ళీ మొదలైంది.

స్పీకర్ వస్తున్న ఏడుపును ఆపుకుంటూ కుర్చీలో విరక్తిగా కూలబడ్డాడు.

సభ్యులందరూ లేచి ముక్తకంఠంతో "గుడ్ ఆఫ్టర్‌నూన్ సార్..." చిరునవ్వుతో విష్ చేసి బుద్ధిగా తమ సీట్లలో కూర్చున్నారు.

ఎప్పుడూ కనీసం ముప్పైశాతం ఖాళీగా ఉండే వెనక సీట్లలో కూడా సభ్యులు నిండుగా కనిపించారు. నిత్యం చేపల బజార్‌లా ఉండే క్యాంటీన్, కారిడార్లు అన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి.

ఇంతలో కొందరు సభ్యులు లేచి "అధ్యక్షా! మాదో చిన్న విన్నపం. మీరు ఆ హెల్మెట్ వగైరా తీసేస్తే బాగుంటుంది. మీకు ఏ హానీ జరగదని మేం హామీ ఇస్తున్నాం" ఎంతో వినమ్రంగా అన్నారు.

స్పీకర్ అపనమ్మకంగానే హెల్మెట్ తీసి ఎందుకైనా మంచిదని అందుబాటులో పెట్టుకున్నాడు.

ప్రతిపక్షం సభ్యుడు బాత్‌రూంకి వెళదామని లేవగానే స్పీకర్ అలవాటు చొప్పున "మీరు కూర్చోండి... కూర్చోండి" అన్నాడు.

ఆశ్చర్యం! మంత్రం వేసినట్టు ఆ సభ్యుడు వెంటనే రెండుసార్లు కూర్చున్నాడు. స్పీకర్ తన కళ్లని తనే నమ్మలేక "అదేమిటి? రెండుసార్లు కూర్చున్నారు?" అయోమయంగా అడిగాడు.

"ఓ అదా!. మీరు రెండుసార్లు కూర్చోమన్నారు కదా అందుకని...ఇకనుంచి మీ ఆజ్ఞ తూచా తప్పకుండా పాటిస్తాం"

'రోజూ గురితప్పకుండా తనను కంకరరాళ్లతో ఒళ్లంతా తూట్లు పొడిచే వ్యక్తి ఇతనేనా?' అని స్పీకర్ మరోసారి ఆశ్చర్యపోయాడు.

ఇంతలో అధికార పక్షం సభ్యులు కొందరు బండెడు ఫైళ్ళు మోసుకొచ్చి స్పీకర్ ముందు ఉంచారు. ఫైళ్ల చాటునుంచి నక్కి నక్కి చూస్తున్న స్పీకర్‌తో "అధ్యక్షా! ఇవిగో. మేం చేపట్టిన, చేపట్టబోయే, చేపట్టబోని ప్రాజెక్టులు, పథకాల వివరాలు ఉన్న ఫైళ్ళు! ఎవ్వరైనా, ఎంత సేపైనా చూసుకోవచ్చు. వాళ్లకి టైం లేకపోతే కావలసిన వాళ్లకి హోం డెలివరీ చేస్తాం. ప్రతిపక్షాలు వేసే ఏ ప్రశ్నకైనా జవాబు చెప్పడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తాను. అడగమనండి" ఎంతో సౌమ్యంగా చెప్పాడు ఇరిగేషన్ మంత్రి.

ఆ మాటలకి ఉద్వేగం ఆపుకోలేక ప్రతిపక్షం సభ్యులు చప్పట్లు కొట్టారు.

వెంటనే ప్రతిపక్షం నాయకుడు లేచి "వీళ్ల చిత్తశుద్ధి మీద, నిజాయితీ మీద మాకు పూర్తివిశ్వాసం ఉంది. ఫైళ్ళు చూడడం అంటే ఒకరకంగా వాళ్లని, వాళ్ల నిజాయితీని శంకించి అవమానించడమే అవుతుంది. కాబట్టి ఆ ఫైళ్ళు చూడాల్సిన పనేలేదు. ఒకవేళ పొరపాటున మేం అడిగినా వాళ్లని ఎట్టిపరిస్థితుల్లోనూ చూపించవద్దని మీరైనా వాళ్లకి చెప్పండి అధ్యక్షా!" అంటూ కూర్చున్నాడు.

ఈసారి అధికారపక్షం వాళ్ళు బల్లలు చరుస్తూ, ఈలలు వేశారు. హిందీ అంతగా తెలీని మరికొందరు ఆనందంతో "ప్రతిపక్షనాయకుడు అమర్ రహే!" అని అరిచారు. అంతా ఓ క్షణం ఖంగుతిన్నారు. పోయినవాళ్లని అమర్‌రహే అంటారని ఎవరో వాళ్ళల్లో జ్ఞానజ్యోతులు వెలిగించారు.


మరుక్షణం "జిందాబాద్!" అన్న కేకలు మిన్నుముట్టాయి. ప్రతిపక్షం నాయకుడు చెమర్చిన కళ్లతో లేచి అందరికీ అభివాదం చేశాడు.

కి ఇచ్చినట్లు సమాచారశాఖమంత్రి లేచి "...గంగా, భాగీరథీ సమానురాళ్లయిన నా అక్కాచెల్లెళ్ళు, తల్లి, పిన్నమ్మ, అత్త ఇత్యాది మహిళామూర్తులకు అంటూ ఉపన్యాసం కొనసాగించి చివర్లో చి.ల.సౌ తిప్పాయమ్మగారికి ఫలానా కార్యక్రమం తప్పక చేపడతాం అని హామీ ఇస్తున్నానన్నాడు.

ఆ సంస్కారానికీ, సంబోధనకీ ముగ్ధులైన చాలామంది ఆనందభాష్పాలు రాల్చారు.

ఇద్దరు, ముగ్గురు మహిళలు తమ కూడా తెచ్చిన రాఖీలు మంత్రి చేతికి కట్టి తృప్తిగా నిట్టూర్చారు.

ప్రత్యేక నక్కబొక్కలపాడు గ్రామం కోసం తీర్మానం చేయడానికి అధికార పక్షమే చొరవ చూపించగానే ఆ ప్రాంతం సభ్యుడు చెంపలు గట్టిగా వాయించుకుంటూ "అయ్యలారా...అమ్మలారా..నన్నూ, నా అవివేకాన్ని క్షమించండి. కలిసి ఉంటే కలదుసుఖం. మనది ఉమ్మడికుటుంబం..అని ఓ క్షణం బుర్రగోక్కుని ఆ మనుషులంతా ఒక్కటే అని మరో సినిమా టైటిల్ కూడా కలిపి మరేమీ తోచక తెలుగుజాతి మనది, నిండుగ వెలుగు జాతి మనది" అని హృదయవిదారకంగా ఏడుస్తూ పాడసాగాడు. ఉద్వేగం ఆపుకోలేక స్పీకర్‌తో సహా



## వెరైటీ టైటిల్


వి.వి.వినాయక్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న చిత్రానికి 'మహదేవ్'టైటిల్‌ను ఖరారు చేయనున్నట్లు తెలిసింది. కన్నడ చిత్రం జోగికి రీమేక్ అయిన ఈ చిత్రాన్ని కడప మేయర్ రవీంద్రనాథ్‌రెడ్డి నిర్మిస్తున్న సంగతి విదితమే. రమణ గోగుల సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రంలో మెరుపుల తార నయనతార హీరోయిన్‌గా వ్యవహరిస్తోంది. శింబు వ్యవహారం గురించి మాత్రం ఆమె ఏమీ మాట్లాడడం లేదు. ఆమె మౌనాన్ని అంగీకారసూచనగా భావిద్దామా!



అందరూ గొంతు కలిపారు.


మైనారిటీ, బిసి, ఎస్సి, ఎస్టీలకు రిజర్వేషన్ల కోటా తొంభై శాతానికి పెంచాలనే ఉద్దేశ్యంతో ఉన్నామనీ, అలాగే వాళ్ళ సంక్షేమం కోసం పదహారువేల కోట్లు కేటాయించాం...చాలకపోతే చెప్పండి భిక్షమెత్తి అయినా మరికొంత ఇస్తాం అన్నాడు ఆ శాఖామంత్రి.

వెంటనే ఆయా వర్గాల ప్రతినిధులు లేచి కోపంగా "ఇదెక్కడి అన్యాయం! బడ్జెట్‌లో సగం మా సంక్షేమానికి కేటాయిస్తే మిగతా వర్గాల గతేంటి? వాళ్ళు మనుష్యులు కారా? వాళ్ల బాగోగులు చూసే బాధ్యత మీకు లేదా? మాకు ఎనిమిదివేల కోట్లు చాలు. మిగతాది అగ్రవర్ణాలలో అడుక్కుతింటున్నవాళ్ళ సంక్షేమానికి వినియోగించండి. ఆఖరిగా అన్నిటికీ ప్రతిభే ఆధారం కావాలి. ఇక నుంచి మాకు ఎలాంటి రిజర్వేషన్లు వద్దు. ఇప్పటివరకూ ఉపయోగించుకున్న దానికే సిగ్గుగా, బాధగా ఉంది మా మాట వినండి..." అంటూ మినిష్టర్‌నిగ బలవంతం చేయసాగారు.



## లాభదాయకం

ఇతర భాషా చిత్రాల్ని తెలుగులో డబ్‌చేసి హిట్, ఫట్‌లు కొట్టే సందర్భాలు ఇప్పుడు ఎక్కువవుతున్నాయి. ఐతే, అనుకోకుండా ఒకరోజు వంటి చిత్రాల్ని నిర్మించిన గుణ్ణం గంగరాజు హిట్ చిత్రమైన 'అనుకోకుండా ఒక రోజు' ఇప్పుడు హిందీలో నిర్మాణమవుతోంది. ఛార్మి నటించిన ఈ పాత్రని భూమిక పోషిస్తోంది. ఈ చిత్రం హక్కుల్ని లాభదాయకంగానే అమ్మినట్లు వినికిడి.




ఆయన కాస్సేపటికి శీలం కోల్పోయి చివరికి గద్గదస్వరంతో సరే అన్నాడు.

సందట్లో సడేమియాలా ఎర్ర గురివింజ పార్టీ సభ్యుడు లేచి ఏదో మాట్లాడబోయాడు.

వెంటనే హోం మినిష్టరు దిగ్గున లేచి "ఆగండి జంపన్నగారు... నాకు తెలుసు. మీ కోరిక మీరు కోరినట్టుగానే రెండురోజుల్లో మీవోయిస్టులతో ఎనభై ఆరోసారి చర్చలు మొదలెడతాం. ఈసారి వెరైటీకి మేమూ, పోలీసూ ఉన్నతాధికారులూ మా కుటుంబసభ్యులతో, ఆయుధాలు లేకుండా దండకారణ్యానికి వెళతాం. ఎంతకాలమైనా వేచి ఉండి వాళ్లతో సంధి కుదుర్చుకుంటాం. కుదిరేవరకూ అక్కడే వాళ్లతోనే ఉండి కాలక్షేపానికి వాళ్ల సిద్ధాంతాలను అనుసరిస్తూ బస్సులూ రైల్వేస్టేషన్లూ తగలేస్తూ, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లను పేల్చేస్తూ మందుపాతరలు పెట్టి కనిపించిన వాళ్లనల్లా చంపేస్తూ ఆఖరిగా షావుకారులు, భూస్వాముల నుంచి మామూళ్ళు వసూలు చేసి వడ్డీ వ్యాపారాలు గట్రా చేసుకుంటూ ఉండిపోతాం..సరేనా?" అన్నాడు తాపీగా.

వెంటనే కొందరు లేచి ఎర్రజెండ ఎర్రజెండ ఎన్నీయలో...ఊరుమనదిరా... అంటూ పాడుతుండగా, మరికొందరు తమ పర్సులు విప్పేసి సమయానికి గొంగలి కన్పించకపోవడంతో ఛల్తాహై అన్నట్టు దోరు కర్టెన్లు భుజానేసుకుని చిందులు తొక్కసాగారు. స్పీకర్ కూడా టేబుల్ మీద దరువేయడం కనిపించింది. డ్యాన్స్‌ల జోరు శృతి మించుతుండడండో స్పీకర్ "ఇక చాలు...ఆపండి...ప్లీజ్ కూర్చోండి" అన్నాడు.

అంతే ! మరుక్షణం మంత్రం వేసినట్టు అంతా ఆగిపోయారు. బుద్ధిగా తమ తమస్థానాల్లో కూర్చున్నారు. అప్రయత్నంగా స్పీకర్ నోరు తెరిచాడు.

ఇంతలో దాదాపు ఓ యాభైమంది అన్ని పార్టీల వాళ్ళూ ఒక లైన్‌లో నిలబడడం కనిపించింది. వాళ్ల చేతుల్లో క్రెడిట్‌కార్డులు, చెక్కులూ కనిపించాయి.

స్పీకర్ ప్రశ్నార్థకంగా చూశాడు. అందరూ అలా ఎందుకు నిలబడ్డారో అతనికి అంతుచిక్కడం లేదు.

వెంటనే కొందరు భోరున ఏడుస్తూ "అధ్యక్షా! మేం ఎంతో అజ్ఞానంతో, అవివేకంతో, మూర్ఖత్వంతో ఈ పవిత్ర సభా సమయాన్ని, ఆస్తిని వ్యర్థం చేశాం. అందుకు ప్రాయశ్చిత్తంగా ఆ నష్టాన్ని భరించాలని నిర్ణయించుకున్నాం" అంటూ ముందుకొచ్చారు.

రెండు కుర్చీలు, ఒక మైకు, ఎనిమిది నిముషాల సమయం వృధా..ఎంతో చెప్పండి. చెక్కు రాసిస్తాను...అంటూ ఒక సభ్యుడు స్పీకర్‌కి తను చేసిన నిర్వాకం వివరించాడు.

స్పీకర్ పక్కనే ఉన్న క్లర్క్ మంగలిషాప్‌లో పెట్టే రేట్ల పట్టికలాంటిది చూసి ఎనభైవేల తొమ్మిదివందలా అర్థవై రూపాయలు అన్నాడు సభ్యుడు చెవుల దాకా నవ్వుతూ చెక్కు రాసిచ్చాడు.

ఆ తర్వాత ఆ కార్యక్రమం మరో అరగంట పాటు కొనసాగింది.

దాదాపు కోటీ అరవై నాలుగులక్షలు వసూలైంది.

ఇదంతా చూస్తున్న గ్యాలరీలో ఉన్న ప్రేక్షకులు చమర్చిన కళ్లతో హర్షధ్వానాలు చేశారు.

స్పీకర్ కూడా ఆనందం పట్టలేక "వండర్‌ఫుల్! ఇదే నేను ఇంతకాలం కలలు కనింది....కోరుకుంది. ఈరోజు సుదినం.. ఈరోజు..." మొరటుగా ఎవరో కుదుపుతున్నట్టు అనిపించి చిరాగ్గా పక్కకి చూశాడు

"లేవండి సార్...మీరిక్కడ నిద్రపోతే ఎలా? అక్కడ సభ్యులు మీరు ఏరని గొడవచేస్తున్నారు. పదండి సార్" సెక్యూరిటీ ఆఫీసర్ ఆదుర్దాగా అన్నాడు.

స్పీకర్ భారంగా నిట్టూర్చి 'ఇదంతా కల! ఈ కల ఎప్పుడు నిజమవుతుందో?' అనుకుంటూ మళ్ళీ హెల్మెట్ పెట్టుకుని తన పాలిట కార్గిల్‌కి బయలుదేరాడు.

★